# వంద స్పీడ్‌తో మునుగోడు అభివృద్ధి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- నియోజకవర్గ వ్యాప్తంగా హరితోత్సవం



చండూరు : ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, ర్యాలీ

చండూరు, జూన్ 19 : ఉప ఎన్నికల తర్వాత మునుగోడు నియోజకవర్గం వంద స్పీడ్‌తో అభివృద్ధిలో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన హరితోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల ప్రభుత్వ భూమిలో ఆయన మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనిస్తున్నదన్నారు. గత ఎమ్మెల్యే తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. మిషన్ భగీరథ చేపట్టి ఫ్లోరోసిస్ తరమిన ఘనత సీఎం కేసీఆర్ దేనన్నారు. చండూరులో త్వరలో రోడ్డు విస్తరణ చేపడుతున్నట్లు వెల్లడించారు. గట్టుప్పల నుంచి కొండ మల్లేపల్లి వరకు రూ.90 కోట్లతో డబుల్‌రోడ్డు నిర్మించనున్నట్లు చెప్పారు. అంతకు ముందుగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. చైర్‌పర్సన్ తోకల చంద్రకళావెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, ఎఫ్‌ఏసీఎస్ చైర్మన్ కోడి సుష్మావెంకన్న, కమిషనర్ ఖాజామొజాయిద్దీన్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, తోకల వెంకన్న, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, కో ఆప్షన్ సభ్యుడు ముజ్జు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉజ్జిని అనిల్‌రావు, ఏత్తపు మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని దండు మల్కాపురం గ్రామంలోఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటడంతోపాటు సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. అలాగే మండలంలోని గ్రామాల్లో హరితోత్సవం నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ ఎల్వర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, పీఏసీఎస్ చింతల దామోదర్‌రెడ్డి, గ్రామ సెక్రటరీ సైదిరెడ్డి పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

జాతీయ రహదారి–65 నుంచి మల్కాపురం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రూ.1.4 కోట్లతో నిర్మించనున్న రోడ్డుని త్వరలో పూర్తిచేస్తామని తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన సిద్దిపేట నర్సింహారెడ్డి, పెంబర్ల పద్మకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్ ఎల్వర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాస్‌రావు,ఆందోళ్ మైసమ్మ ఆలయ చైర్మన్ సిద్దిపేట శేఖర్‌రెడ్డి, రైతు బంధు సమితి కన్వీనర్ బోయిని లింగస్వామి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గిర్కాటి నిరంజన్‌గౌడ్, ఉప సర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షుడు ఈడ్దుల మస్తాన్ బాబు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

- మునుగోడు : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలోఎంపీపీ కర్నాటిస్వామియాదవ్, ఎంపీడీఓ ఆర్. భాస్కర్, సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపీటీసీలు ఈద నిర్మలాశరత్‌బాబు, బొడ్డు శ్రావణీనాగరాజుగౌడ్, పీఆర్‌డీఈ రఘుపతి, వ్యవసాయ ఏడీ యాదగిరి, ఏఈ రామకృష్ణ, ఎంపీఓ సుమలత, కార్యదర్శి మురళీమోహన్, పందుల శ్రీను, శ్యామల, కల్పన పాల్గొన్నారు.
- నాంపల్లి : మండలంలోని మేళ్లవాయిలో ఎక్సైజ్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, ఎంపీడీ శేషుకుమార్, ఎక్సైజ్ సీఐ భూషణ్, సర్పంచ్ గుండబోయిన మైవమ్మ పాల్గొన్నారు.
- మర్రిగూడ : మండలంలోని సరంపేటలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ వెనమల్ల వెంకటమ్మ, ఏపీఓ వెంకటేశం,పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.
- సంస్థాన్ నారాయణపురం: మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మాన్య నాయక్, ఎంపీడీఓ రాములు, సర్పంచులు మైల యాదవరెడ్డి, పాపయ్య, సుర్వి యాదయ్య గౌడ్, దోనూరి సుశీల, పాండు రంగానాయక్ పాల్గొన్నారు.


చౌటుప్పల్ : 6వవార్డు హరితోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, అధికారులు, కౌన్సిలర్లు


మునుగోడు: మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు,అధికారులు


తంగేడు వనంలో మొక్కకు నీళ్లు పోస్తున్న జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

## భావితరాల సంక్షేమం కోసమే హరితహారం

- జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

చౌటుప్పల్ : భావితరాల సంక్షేమమే కోసం సీఎం కేసీఆర్ హరితహారం చేపటారని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. హరితోత్సవంలో భాగంగా మండలంలోని లక్కారం తంగేడువనంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొమ్మిదేండ్లలో హరితహారం ఫలితాలు అబ్బురపరిచేలా ఉన్నాయన్నారు. ఇదంతా సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైన్నదని పేర్కొన్నారు. మొక్కలతో సకల జీవరాశులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, బీసీ వెల్ఫే ఆఫీసర్ యాదయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, ఫారెస్ట్ పాల్గొన్నారు.

## మొక్కలతో మానవళికి మనుగడ

- కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్

చండూరు : మొక్కలతో మానవళికి మనుగడ అని కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. హరితోత్సవంలో భాగంగా సోమవారం మండలంలోని పుల్లెంల గ్రామంలో ఖర్జూర, ఈత మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచులు బొబ్బిల సంధ్యారాణి, పల్లె వెంకటయ్య, అబ్కారీ సూపరిటెండెంట్ సంతోష్, సీఐ మల్లయ్య, ఎస్ఐ గురవయ్య, అఖిల్, బొడ్డు సతీష్, బొబ్బల శ్రీనివాస్‌రెడ్డి, పాలకూర రాములు గీత కార్మికులు పాల్గొన్నారు.


నాంపల్లి :మేళ్లవాయిలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి


మర్రిగూడ : సరంపేటలో మొక్కను నాటుతున్న ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి ,అధికారులు


రామన్నపేట : కక్కిరేణి గ్రామంలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్


సంస్థాన్ నారాయణపురం :గుజ్జలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ యాదవరెడ్డి

## మడేలయ్య ఆలయానికి స్థలం కేటాయింపు

నాంపల్లి, జూన్19: మండలంలోని దామెర గ్రామంలో రజకుల ఆరాధ్య దైవం మడేలయ్య ఆలయ నిర్మాణానికి సర్పంచ్ దామెర యాదగిరి స్థలాన్ని కేటాయించారు. దాంతో సర్పంచ్, గ్రామస్తులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు సర్పంచ్ దామెర యాదగిరి, ఉప సర్పంచ్ బచ్చుబోయిన పెద్దులుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భూతరాజు నాగార్జున్, వట్టిపల్లి నాగరాజు, వట్టిపల్లి నరేశ్, వంటెద్దు చలపతి రెడ్డి, తల్లోజు నర్సింహాచారి పాల్గొన్నారు.

## 'దామెరభీమనపల్లి మీదుగా బస్సును పునరుద్ధరించాలి'

మర్రిగూడ, జూన్ 19 : మండలంలోని దామెరభీమనపల్లి మీదుగా నల్లగొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని ఎంపీటీసీ శిలువేరు విష్ణు కోరారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ డిపోలో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బస్సులు సకాలంతో రాకపోవడంతో పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో కూడా వినతిపత్రం ఇచ్చినప్పటికీఅధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఉదయం,సాయంత్రం పాఠశాల సమయంలో బస్సును నడపాలని కోరినట్లు ఎంపీటీసీ విష్ణు విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించారు.ఆయన వెంట బీఆర్‌ఎస్ యువజన నాయకులు కాస రమేశ్, అంబల్ల రవిగౌడ్, శేఖర్ గౌడ్, శ్రీకాంత్, సాయి పాల్గొన్నారు.

## ఖర్చులకు డబ్బులు ఇవ్వలేదని హత్య

- లక్కారంలో మహిళా మృతి కేసును చేధించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఏసీపీ మొగులయ్య

చౌటుప్పల్, జూన్ 19 : చౌటుప్పల్ మున్సిపాలిటీపరిధిలోని లక్కారం చర్చి కాలనీలో ఈ నెల 15న హత్య గురైన మహిళ హత్య కేసును పోలీసులు చేధించారు. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేవంలో ఏసీపీ మొగులయ్య కేసు వివరాలను వెల్లడించారు. హైదరాబాద్‌లోని మీరాలమండికి చెందిన తోకల నగేశ్, భార్య శోభ(39)ఇద్దరు కూతుర్లుతో కలిసి లక్కారం చర్చి కాలనీలో రెండేండ్లుగా నివాసముంటున్నారు. నగేశ్ పాత టైర్ల వ్యాపారం చేస్తుండగా..శోభ స్థానికంగా దివీస్ పరిశ్రమలో స్వీపర్‌గా పనిచేస్తున్నది. ఈనెల 15 నగేశ్ భార్యను ఖర్చుల కోసం డబ్బులు అడిగాడు. దాంతో ఆమె నిరాకరించడంతో గొడవపడి టవల్‌తో గొంతు నొక్కి హత్య చేసి పరారయ్యాడు. మృతురాలి కూతురు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం హైదరాబాద్‌లోని మీరాలమండిలో నిందితుడిని పట్టుకుని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఏసీపీ తెలిపారు. సమావేశంలో సీఐ ఎస్.దేవేందర్, ఎస్ఐ యాదగిరి ఉన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ మొగులయ్య

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

సంస్థాన్ నారాయణపురం, జూన్ 16 : మండలంలోని వెంకాంబావితండాలో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను సర్పంచ్ పాండు రంగానాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తండాల అభివృద్ధికు అధిక నిధులు కేటాయించి సహకరిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయలక్ష్మి, కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు కొర్ర శ్రీను,రఘు, సుశీల, రాజు పాల్గొన్నారు.

### నాంపల్లిలో..

నాంపల్లి : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ శేషుకుమార్, సర్పంచ్ సంజీవరెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు శీలం జగన్‌మోహన్‌రెడ్డి, బెక్కం రమేశ్, తుమ్మలపల్లి గోపాల్‌రెడ్డి, గజ్జెల శివారెడ్డి, పల్లెటి కరుణాకర్ పాల్గొన్నారు.